ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామంలో పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులు మెరుపు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసి బోయలకుంట్ల సమీపంలోని ఆశ్రమం వద్ద ఆరు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డి.ఎస్.పి కె ప్రమోద్ తెలిపారు. ప్రధాన నిందితుడు మద్దిలేటి కోడూరు శ్రీనివాసులు గురుస్వామి షేక్ అబ్దుల్లా నబి గఫార్ బేగ్ వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

# పొద్దుపొడుపుకు ముందే ఎన్టీఆర్ భరోసా :-

ఉదయం న్యూస్ శిరివెళ్ల



టిడిపి సీనియర్ నేత నీటి సంఘం చైర్మన్ సూర రామశిరివెళ్ల : -సమాజంలోని పెన్షన్ దారులకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పొద్దు పొడుపుకు ముందే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఆసరాగా నిలుస్తున్నదని టిడిపి సీనియర్ నేత నీటి సంఘం చైర్మన్ సూర రామ పేర్కొన్నారు. జనవరి నెల చివరి రోజు ముందుగానే ఫిబ్రవరి నెల పెన్షన్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పింఛన్ అందించినట్లు పెన్షన్ పథకం ఆసరాగా నిలుస్తున్నదని సూర రామ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాపు రాయల్ పేట సలాదిపేట సాయిబాబా నగర్ తదితర కాలనీలలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుర రామ మాట్లాడుతూ వృద్ధులు వికలాంగులు, వితంతువులు అనారోగ్యం బారిన పడిన అభాగ్యులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సహాయం వల్ల నెలవారి ఆరోగ్య వైద్య ఖర్చులతో పాటు కొన్ని పేద కుటుంబాలు సైతం వృద్ధులపై విసుగు చెందకుండా ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అభాగ్యుల సంక్షేమం కోసం ఏకకాలంలోనే పెంచిన పెన్షన్ను పంపిణీ చేసిన ఘనత సెలవులు వస్తే ముందుగానే పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని సూర రామ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్ ఇతర ప్రముఖులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# బద్వేల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్...

బద్వేలు ఉదయం ప్రతినిధి



స్టేషన్ చుట్టుపక్కల పాత పోలీస్ క్వార్టర్స్ ను పరిశీలన...అనంతరం పోలీస్ స్టేషన్లోని రికార్డును పరిశీలించి స్టేషన్ స్టాఫ్ తో ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీసిన జిల్లా ఎస్పీ...బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరతను పరిష్కరిస్తానన్న ఎస్పీ...అనంతరం మీడియాతో మాట్లాడుతూ వివిధ సమస్యల మీద స్టేషన్కు వచ్చే బాధితుల తో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుంది...అసంఘటిత కార్యక్రమాలు నిర్వహించే వారిపై డ్రోన్స్ ద్వారా డేగ కన్ను వేసి అసంఘటిత కార్యక్రమాలను అడ్డుకట్టు వేస్తామని తెలిపారు...

## మేడారంలో గవర్నర్‌కు ఘనస్వాగతం పలికిన కరీంనగర్ సీపీ:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మేడారం సమ్మక్క-సారలక్క వనదేవతల దర్శనార్థం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ కు పూల మొక్కను అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన గవర్నర్ వెంట, మంత్రి సీతక్క, జిల్లా ఉన్నతాధికారులు మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఐదుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కార్యాలయం నుండి ఏవో వై.వి. మునిరామయ్య, మహిళా పోలీసు స్టేషన్ నుండి ఎస్సై చల్ల రాజన్న, ట్రాఫిక్ పి.ఎస్. నుండి మహమ్మద్ ముస్తఫా, ఏ.ఆర్. పోలీస్ హెడ్ క్వార్టర్స్ విభాగం నుండి, ఏఆర్ ?ఎస్సైలు ఖలీల్, మహమ్మద్ బాషు పదవీ విరమణ పొందారు.కరీంనగర్ అడిషనల్ డీసీపీ పరిపాలన వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఇరువురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో సీపీఆర్--బీఎల్ఎస్

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ




అవగాహన కార్యక్రమంఆళ్లగడ్డలోని ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో యన్. ఐ. టి. సి. ఆసుపత్రి ఆధ్వర్యంలో సీపీఆర్ (జూ=) మరియు బేసిక్ లైఫ్ సపోర్ట్ (దీూ) అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి యన్. ఐ. టి. సి. ఆసుపత్రి అనస్థీషియా విభాగానికి చెందిన డా. వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్--బీఎల్ఎస్ విధానాలు ప్రాణాలను ఎలా కాపాడగలవో విద్యార్థులకు సవివరంగా వివరించారు.
డా. వంశీ కృష్ణ హఠాత్తుగా గుండె ఆగిపోయిన సందర్భాలు, శ్వాస సమస్యలు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, సీపీఆర్--బీఎల్ఎస్ ప్రాముఖ్యతను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని, ప్రాక్టికల్‌గా సీపీఆర్--బీఎల్ఎస్ విధానాలను నిర్వహిస్తూ స్పష్టమైన అవగాహన పొందారు.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మానవీయ విలువలు, సమాజ సేవ పట్ల బాధ్యత మరింత పెరిగిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.
అలాగే ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాల్లో వైద్య అత్యవసర పరిస్థితుల్లో ప్రాణవి ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు, అత్యవసర అంబులెన్స్ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. సమయానికి సరైన వైద్యం అందితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.
అదేవిధంగా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు అవకాశం కల్పించిన ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీ శివరామి రెడ్డి గారికి, పూర్తి సహకారం అందించిన కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బందికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అప్పులు కాదు" నిధులు కావాలి:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు


హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోందనగానే తమకు వచ్చే నిధులు, రాయితీలు, వెసులుబాట్ల కోసం అన్ని రాష్ట్రాలు ఆత్రంగా ఎదురు చూస్తూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు, వెసులుబాట్లు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసే సాధనంగా ఉండే పరిస్థితులయితే కనిపించడం లేదు.
నానాటికి పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వాల అప్పులను గమనిస్తే ఈ విషయం స్పష్ట మవుతుంది.
తమ రోజువారి అవసరాలను తీర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులపై ఆధారపడాల్సి రావటమే తాజా ధోరణిగా ఉన్నది.
2024-25 సంవత్సరానికి తమిళనాడు ప్రభుత్వానికి వచ్చిన ఆదాయంలో 35 శాతం అప్పులే..
అదేవిధంగా మహారాష్ట్రకు వచ్చిన ఆదాయంలో 26% అప్పులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ మోతాదులో అప్పులు ఉండటమనేనది, పదేళ్ల క్రితం ఊహించు కోవడానికి కూడా అసాధ్యం.
కోవిడ్ తర్వాత మారిన పరిస్థితి
కోవిడ్ సమయంలో ఆర్థిక వ్యవస్థ విపరీతంగా దెబ్బ తినటంతో రాష్ట్ర ప్రభుత్వాల అప్పులు 2020-21 నుంచి క్రమంగా పెరుగుతూ వచ్చాయి.
కోవిడ్ వైపరీత్యం రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలకు పెట్టిన గండిని పూడ్చటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు అరవల్ల కొరగానే మిగిలిపోయాయి.
అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వాల అప్పులు తగ్గుముఖం పట్టే స్థితిలో లేవు.
పైగా రాష్ట్ర ప్రభుత్వాలు నానాటికి రాష్ట్ర అభివృద్ధి రుణాల పేరుతో అప్పులు చేస్తూనే ఉన్నాయి.
నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా, లాభదాయకంగా నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు స్పెషల్ పర్పస్ వెహికల్ లాంటి అనేక మార్గాలలో సేకరించే అప్పులు చివరకు రాష్ట్రాల రోజువారి అవసరాలు తీర్చుకోవడానికి ఖర్చయిపోతున్నాయి.
ఆర్థిక సంఘం సిఫార్సులను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం 15వ ఆర్థిక సంఘం కేంద్రానికి వచ్చే ఆదాయాలలో 41 శాతం రాష్ట్రాలకు పంచాలని నిర్ణయించిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వాలు రుణ భారాన్ని తప్పించుకోలేకపోతున్నాయి.
కానీ కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్నులలో గణనీయమైన భాగం సెస్సులు, సర్ చార్జీల రూపంలోకి మారడంతో రాష్ట్రాలకు వచ్చే నికర ఆదాయం తగ్గిపోతూ వచ్చింది.ఈ సెస్సులు సబ్ చార్జీలు కూడా రాష్ట్రాలకు పంపిణీ చేయాలని ఆర్థిక సంఘం సిఫార్సు చేయకపోవటమే దీనికి ప్రధాన కారణం.
పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో పరోక్ష పన్నులు గణనీయంగా ఉంటాయి. అటువంటి రాష్ట్రాలకు కేంద్రం అనుసరిస్తున్న ఈ వైఖరి మరింత నష్టదాయకంగా మారింది.
జీఎస్టీతో పెను మార్పులు2017లో జీఎస్టీ అమలు మొదలైన తర్వాత మొత్తం ఆదాయం కేంద్రానికి చేరి ఆ తర్వాతనే కేంద్రం చేతుల మీదుగా రాష్ట్రాలకు తిరిగి వస్తుంది.
ఈ మొత్తం కసరత్తులో పన్నులు వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషికి తగ్గ ప్రతిఫలం లేదు.
దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరిపే సంక్షేమ పథకాల కోసం కూడా అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది.
ఆర్థిక వ్యవస్థను లేదా ఆర్థిక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి కావలసిన మౌలిక వనరుల కొరతను అన్ని రాష్ట్రాలు ఎదుర్కొంటున్నాయి.ప్రభుత్వాలు పెట్టే పెట్టుబడులు కుదించుకు పోవడంతో ప్రైవేటు పెట్టుబడులు కూడా వెనుకంజ వేస్తున్నాయి. ఈ కాలంలో కేంద్రం నుంచి వచ్చిన నిధులల్లో కొద్దిపాటి పెరుగుదల మాత్రమే ఉన్నది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

# రహదారులపై భద్రతే ప్రజా జీవితాలకు రక్ష.

రాయచోటి, జనవరి 31 :ఉదయం ప్రతినిధి



రహదారులపై భద్రతే ప్రజల జీవితాలకు మరియు కుటుంబాలకు రక్ష అని, రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.శనివారం మదనపల్లి బైపాస్ రోడ్డు లో పి పి ఆర్ ఫంక్షన్ హాల్ నందు రవాణా శాఖ ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సభ లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.దేశంలో 1989 నుండి జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను జరుపుకుంటున్నామని రహదారి భద్రతపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చాలా శ్రద్ధ పెట్టాయన్నారు. హిట్ అండ్ యాక్సిడెంట్ పథకం 2022 క్రింద హిట్ అండ్ రన్ మోటర్ ఆక్సిడెంట్ లో చనిపోతే 2 లక్షల రూపాయల పరిహారం గాయాల పాలైన వారికి 50 వేల రూపాయల పరిహారం ఇవ్వబడుతుందన్నారు రోడ్డు ప్రమాదాలలో ప్రమాదం జరిగిన వారిని గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రమాదం జరిగిన వారిని కాపాడిన వారికి 25 వేల రూపాయల నగదు బహుమతి ఇస్తున్నారని దీని ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని రక్షించే గుణం అలవాటు అవుతుందన్నారు. రహదారి ప్రమాదాలలో గాయపడిన వారికి నగదు రహిత చికిత్స పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరియు జాతీయ ఆరోగ్య సంస్థలు సమన్వయంతో అందిస్తాయన్నారు ఈ పథకం క్రింద ప్రమాదం జరిగిన వారికి ఒక్కొక్కరికి ఏడు రోజుల లోపల ఒకటిన్నర లక్షల రూపాయలు చికిత్స నిమిత్తం అందజేయబడుతుందన్నారు. జిల్లాలో రోడ్డు భద్రతపై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నెల రోజుల పాటు కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, కమర్షియల్ వాహన డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. దేశంలో ఇతర వ్యాధులతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల వల్లే అత్యధికంగా ప్రాణనష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరంలో దేశంలో లక్షల సంఖ్యలో ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని, ప్రతి గంటకు సగటున 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో సగటున ఇద్దరూ రోడ్డు ప్రమాదాల కారణంగా చనిపోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల వలన ఒకరి నిర్లక్ష్యం వల్ల ఒక్క కుటుంబమే కాకుండా రెండు మూడు కుటుంబాలు జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రమాదాల కారణంగా శాశ్వత వికలాంగత, బ్రెయిన్ ఇంజరీలు, హెడ్ ఇంజరీలు జరిగి అనేక కుటుంబాల భవిష్యత్తు నాశనం అవుతోందని తెలిపారు.37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయడానికి పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యా సంస్థలు, ఎన్జీవోలు, పౌర వేదికలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. బ్రేకులు సరిగా పనిచేయని వాహనాలు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలతో రోడ్లపై ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ ఇమేజెస్ ద్వారా ప్రమాదాల డేటాను జియో ట్యాగ్ చేసి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి అవసరమైన ఇంజినీరింగ్ మార్పులు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో బాధితులకు చికిత్స అందిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. యువత సినిమాల్లో కనిపించే స్టంట్స్‌ను అనుకరించకుండా, రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రతను గౌరవించడం ద్వారా తమ జీవితాలను మాత్రమే కాకుండా ఇతరుల జీవితాలను కూడా రక్షించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం తో ప్రారంభించి, అనంతరం వివిధ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, ఏపీఎస్ఆర్టీసీ ఒకటవ డిపోకు చెందిన ఎస్.ఏ. పీర్, రెండవ డిపోకు చెందిన ఎస్ఎన్ భాష, ఎస్ ఖాదర్ వలీ ఆదిత్య కాలేజీ ఇంజనీరింగ్, పి. రాజు విశ్వం కాలేజ్, వి రాజేంద్ర మిట్స్ కాలేజీ, పి శ్రీనివాస్ వశిష్ట స్కూల్ వారికి బెస్ట్ డ్రైవర్ల గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, డి టి ఓ కే. ప్రసాద్, ఆర్టీవో అశోక్ ప్రతాప్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారి దయాకర్,ఎన్జీవోలు, ప్రైవేటు వాహన డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.శనివారం మదనపల్లి మండలం కొండామర్రిపల్లి పంచాయతీలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బయోమెట్రిక్ ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే వేలిముద్ర తీసుకుని నగదును లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి వద్దనే పెన్షన్ అందుతుందా, ఏ రోజు పింఛను అందుతోంది, ఎన్ని గంటల సమయంలో అందుతుంది, ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారా వంటి ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఏమైనా ఉందా? ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నది తదితర విషయాలని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి పైప్ లైన్లు డ్రైనేజ్ కాలవలో కలవకుండా లీకేజ్ లేకుండా సురక్షిత మంచినీటిని ప్రజలకు అందించే విధంగా చూడాలని ఎక్కడ నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని పంచాయితీ సెక్రెటరీ, ఎంపీడీవో లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

వృద్ధులకు పింఛన్లను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

